Telugu vratalu
www.greatertelugu.com

# శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

కలియుగమున సమస్త పాపములను పోగొట్టి సకల సౌభాగ్యములను అష్టయిశ్వర్యముల ను పుత్ర పౌత్రాభివృద్ధియును కలుగజేయు వ్రతము శ్రీ సంతోషిమాత వ్రతము. పూర్వము ఒకనాడు విఘ్నేశ్వరుడు శివధ్యాన యోగశక్తిచే అఖండానందభరితుడై యుండగా వారినేత్రముల నుండి ఒక మహోజ్వలమైన జ్యోతి ప్రజ్వరిల్లి ఒక కమలమునం దు నిల్చెను అందుండి ఒక ప్రసన్న వదనము గల అయోనిసంధ్యాతయగు ఒకబాలిక ఉద్భవించెను. ఆమెయొక్క త్రిభుజములలో ఖడ్గము, శూలము, ఒక క్షీరామృత పాత్ర ఉండెను. ఆమె చతుర్భుజములతో భక్తులకు అభయమిస్తూ చిరునగవుతో చూడముచ్చట గా నుండెను. ఆసమయమున నారదమహర్షి ఆచటకేతెంచి ఈవిడ్డూరము కని ఆబాలికను సంతోషిమాత యని నామకరణము చేసెను.

ఈ వ్రతనియమునకు కావలసిన ముఖ్యమైన పూజా ద్రవ్యములు

ఈ వ్రతమునకు పసుపు కుంకుమ, చందనం, పన్నీరు, పువ్వులు బిళ్వపత్రములు, తమలపాకులు, వక్కలు, సాంబ్రాణి అగరవత్తులు రాగిగాని వెండిగాని కలశము, ఉద్ధరిణి పంచపాత్ర కావలెను. హారతి ఇచ్చుటకు కర్పూరం, ఒకచిన్న గంట కావలెను. తరువాత పసుపు కుంకుమలతో తడిపిన అక్షతలు వేయించిన శనగలు, తెల్లనువ్వులు, బెల్లం, కొబ్బరికాయలు సిద్ధంచేసుకోవలెను. పంచామృతమునకు కావలసిన ఆవుపాలు, ఆవు పెరుగు ఆవునెయ్యి, పుట్టతేనె పటికబెల్లం కావలెను. మామిడి ఆకులు మేడికట్టెలు కూడా కావలెను. సంతోషిమాతా చిత్రపటమునకు ఇరుప్రక్కల దీపారాధన చేయుటకు ఆవునెయ్యి ఒత్తులు సిద్ధం చేసుకోవలెను. మాతకు శక్తికొలది ఒక మంచిచీర, రవికెలగుడ్డ సమర్పించుకోవలెను. తరువాత గజం పొడవు నూలు దారపు దండను "12"వరసలుగా అమర్చుకొని దానికీ "20"ముడులు వేసి వ్రతముచేయు స్త్రీలు తమ మెడలో ధరించవలెను. ఆతరువాత అమ్మవారి పూజాపీఠమును పసుపు కుంకుమలతో అలంకరించి బియ్యపుపిండితో అష్టదళ పద్మమేర్పరచి మాత విగ్రహమునుగాని చిత్రపటమునుగాని ప్రతిష్ఠచేసి పసుపుతో చేసిన విఘ్నేశ్వరుడ్ని తమలపాకులో ఉంచి కలశము ప్రక్కనే ఉంచవలెను. ఆ కలశమునకు గంధాక్షతలు అద్ది పరిశుద్ధమైన జలముతో నింపి ఒక పుష్పమును మామిడి ఆకులకొమ్మను కలశములో ఉంచవలెను. ఆకలశముపైన ఒకకొబ్బరికాయకు బొట్లు పెట్టి పీచుపైకి ఉంచునట్లుగా అమర్చవలెను. ఈవ్రతము చేయువారు ఆశుక్రవారంనాడు తలంటు స్నానమాచరించి ఉపవాసమును

Telugu vratalu
www.greatertelugu.com



ఉండవలెను. పులుపు వస్తువులను తాము తినరాదు. ఇసురులకు ఈయరాదు ఎవరికీ దక్షిణ ఇవ్వరాదు. ఇది ముఖ్యమైన నిబంధన, మరునాడు ఉదయం శనివారం బ్రాహ్మణులకు భోజనముపెట్టి తమ శక్తికొలది దక్షిణ తాంబూలాదులు నూతన వస్త్రములను సమర్పించుకొని వారి ఆశీస్సులను పొందవలెను. పూజగావించి కలశములోని మంత్రజలమును అందరూ శిరస్సుపైన చల్లుకోవలెను. ఇల్లుఅంతా చల్ల వలెను. స్త్రీ పురుషులు అన్ని జాతులవారు ఈవ్రతమును ఆచరించవలెను. అధమపక్షం ఈ వ్రతమును ఏడువారములైన చేసినచో సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యములు పొంది అంత్య కాలమున ముక్తిపొందెదరు.

శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

ఓం కేశవాయ స్వాహా

ఓం నారాయణాయ స్వాహా

ఓం మాధవాయ స్వాహా

ఓం గోవిందాయ నమః

ఓం విష్ణవే నమః

ఓం మధుసూధనాయ నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం వామనాయ నమః

ఓం శ్రీధరాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం పద్మనాభాయ నమః

ఓం దామోదరాయ నమః

ఓం సంరక్షణాయ నమః

ఓం వాసుదేవాయ నమః

ఓం ప్రద్యుమ్నాయ నమః

ఓం అనిరుద్ధాయ నమః

ఓం పురుషోత్తమాయ నమః

ఓం అధోక్షజాయ నమః

Telugu Vratalu
www.greatertelugu.com

# శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఓం నారసింహాయ నమః

ఓం హరయే నమః

ఓం శ్రీ కష్ణాయ నమః

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్

ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

ఓం శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః ఉమామహేశాభ్యాం నమః వాణీ హిరణ్య

గర్భాభ్యాం నమః సచీపురందరాభ్యాం నమః అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః

శ్రీ సీతారామాభ్యాం నమః సర్వేభ్యో దేవేభ్యో నమః మాతృభ్యో నమః పితృభ్యో నమః

ఆయం ముహూర్తః సుమూహూర్తోస్తు

తదేవలగ్నం సుదినం తదేవ

తారాబలం, చంద్రబలం తదేవ

విద్యాబలం దైవబలం తదేవ

లక్ష్మీపతే తేఘ్రియుగం స్మరామి

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః

తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువానీతి ర్మతిర్మమ

స్మృతే సకల కళ్యాణ భాజనం యత్రజాయతే

పురుష స్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్

సర్వదా సర్వకార్యేషు నాస్తితేషామ మంగళం

యేషాం హృదిస్థో భవన్మంగళాయ తపం హరిః

లాభస్తేం జయిస్తేషాం కుతస్తేషాం పరాభవః

యేషా మిందీవరశ్యామో హృదయస్థో జనార్ధనః

ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్

లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్

శ్రీ వినాయక ప్రార్థన

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః

లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజానన

Telugu vratalu
www.greatertelugu.com



శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

వక్రతుండ శూర్పకర్ణో హేరంబస్కంధ పూర్వజమ్
షోడశైతాని నామాని యఃపఠేత్ శృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే
అభీప్సితార్థ పద్ధ్యర్థం పూజితోయః సురైరపి
సర్వవిఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః

ఓం దేవీ గాయత్రీ ఛందః ప్రాణాయామే వినియోగః ఓం భూః ఓం భువః ఓగ్ ం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్ ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ఓమాపోజ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భువః సువరోమ్.

మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే వైవశ్వత మన్వంతరే అష్టావింశతి తమే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, సమస్త దేవతా బ్రాహ్మణసన్నిధౌ ఆస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాదిషష్టి సంవత్సరాణాం మధ్యే ... ... నామ సంవత్సరే .... ఆయనే .... ఋతౌ .... మాసే .... పక్షే .... తిథౌ .... వాసరయుక్తానాం ఏవంగుణ విశేషణ విశిష్టాయాం ఆస్యాం శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య ధైర్య విజయాయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థ ఫలసిద్ధ్యర్థం పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం సమస్త మంగళావాప్త్యర్థం శ్రీ సంతోషిమాతా దేవతా ముద్దిశ్య శ్రీ సంతోషిమాత దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే తదంగత్వేన కలశపూజాం కరిష్యే.

(కలశ గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య - కలశమునకు గంధపు బొట్లుపెట్టి అక్షతలద్ది లోపల ఒక పుష్పముసుంచి)

(హస్తేన విదాయ-చేతితో ఆ కలశముపై మూసి)

Telugu vratalu
www.greatertelugu.com

# శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

కలశస్య ముఖేవిష్ణు కంఠేరుద్రః సమాశ్రితఃబు

మూలేతత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణా స్మృతా,

కుక్షౌతు సాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా

ఋగ్వేదో థయజుర్వేద స్సామవేదో హ్యథర్వణః

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః

ఆయాం తు దేవ పూజార్థం దురితక్షయ కారకాః

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి

నర్మదే సింధుకావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

మంత్రము : అపోవా ఇదగ్ ం సర్వం విశ్వమాతా న్యానః ప్రాణావా అసః పశవ ఆపోన్నమాపో మృతమానః సమ్రాడాపో విరాడాపః సర్వాడాపశ్చందాగ్ ం స్యాపో జ్యోతిగ్ ం స్యాపో యజుగ్ ం ష్యాప నృత్యమానః సర్వదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్.

కలశోదకేన పూజాద్రవ్యాణి దేవమంటప మాత్మానం సంప్రోక్ష .... కలశమునందలి జలముతో పూజావస్తువులను, దేవ మంటపమును తన్ను ప్రోక్షించుకొనవలెను.

గణాదిపతి పూజా

గణానాం త్వాం గణపతిగ్ ం హవామహే

కవిం కవీనా ముపమశ్రవస్తమమ్

జ్యేష్టరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత

అనః శృణ్వాన్నూతిభిః సీదసాదనమ్.

శ్రీ మహాగణపతిం ధ్యాయామి, ఆవాహయామి, సింహాసనమ్ సమర్పయామి, పాదయో పాద్యం సమర్పయామి, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి. స్నపయామి, స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి, వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి గంధం ధారయామి గంధస్యోపరి అలంకరణార్థం మక్షతాన్ సమర్పయామి

పుష్పైః పూజయామి

ఓం సుముఖాయ నమః

ఓం ఏకదంతాయ నమః

Telugu Vratalu
www.greatertelugu.com


ఓం కపిలాయ నమః
ఓం గజకర్ణికాయ నమః
ఓం లంబోదరాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం గణాధిపాయ నమః
ఓం ధూమకేతవే నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం ఫాలచంద్రాయ నమః
ఓం గజాననాయ నమః
ఓం వక్రతుండాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః

నానావిధ పరిమళ పుష్పాణి సమర్పయామి. ధూపార్థం అక్షతాన్ సమర్పయామి.

ఓం భూర్భువః సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ దేవీసవితః ప్రసువ సత్యంత్వ ర్తేన పరిషించామి. అమృతమస్తు అమృతోపస్తరణమసి.

ఓం భూర్భువః సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ దేవీసవితః ప్రసువ సత్యంత్వ ర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి.

ఓం ప్రాణాయ స్వాహా ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా ఓం బ్రాహ్మణే స్వాహా
బ్రహ్మణి మ ఆత్మామృతత్వాయ
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

అమృతాపిధానమసి. ఉత్తరాపోశనం సమర్పయామి. తాంబూలం సమర్పయామి.
నీరాజనం సమర్పయామి. నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

Telugu vratalu
www.greatertelugu.com


వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ
అవిఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ....
మహాగణాధిపతయే నమః మంత్రపుష్పం సమర్పయామి ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి. సర్వోపచార పూజాం సమర్పయామి.
యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిపతి యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే.
అనయా షోడశోపచార పూజయా భగవన్ సర్వదేవాత్మకః శ్రీమహా గణాధిపతి సుప్రీతః సుప్రసన్నో భవతు.
(అని అక్షతలతో జలము విడువవలెను.)
పూర్ణ కలశ పూజ
పూజాపీఠముపై బియ్యముతో అష్టదళ పద్మమును వేసి దానిపై శుద్ధజలపూర్ణమగు కలశమును ఉంచి దానిపై మామిడి రెమ్మలను పైని నారికేళ ఫలమును ఉంచవలెను.
(దానిపై హస్తమును ఉంచి)
మంత్రము : ఇమమే వరుణః శ్రుధీహన మధ్యాచ మృడ
యుత్వా మవస్యురాచకే
పూర్ణకలశే వరుణం స్థాపయామి.
ధ్యాయామి, ఆవాహయామి, ఆసనం సమర్పయామి. పాద్యం సమర్పయామి. అర్ఘ్యం సమర్పయామి. స్నపయామి. వస్త్రం సమర్పయామి. యజ్ఞోపవీతం సమర్పయామి. గంధం సమర్పయామి. అక్షతాన్ సమర్పయామి. పుష్పాణి సమర్పయామి. ధూపమాఘ్రాపయామి దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి. మంత్రపుష్పం సమర్పయామి, నీరాజనం దర్శయామి, నమస్కారాప సమర్పయామి.
శ్రీ సంతోషీమాతా పూజావిధిః
అనయా పూజయా కలశస్థ వరుణః సుప్రీతో భవతు
ప్రార్థనా :
యా బ్రహ్మేంద్ర మధానురార్చితాపదా

Telugu vratalu
www.greatertelugu.com


నమ్మోద సంధాయినీ
భక్తాభీష్ట వరప్రదా సువదనా
విఘ్నేశ సత్పుత్రికా
యా దేవర్షి హృదయాబ్జ పీఠనిలయా
నిత్య ప్రసన్నాత్మికా
సంతోషిదేవతా భగవత్
సా పాతు నః సర్వదా

శ్లోకము :
మాతః సర్వజగద్ధాత్రి యావత్ పూజావసానకమ్
తావత్త్వం కృపయా దేవి బింబేస్మిన్ సన్నిధిం కురు
ఆవాహితాభవ స్థాపితాభవ సుప్రసన్నాభవ, వరదాభవ,
అవకుంఠితాభవ స్థిరాసనం కురు ప్రసీద ప్రసీద ప్రసీద.

శ్లోకము :
సర్వ సిద్ధిప్రదాం సర్వలోకైక ప్రియదర్శినీమ్
ధ్యాయామి దేవీం సంతోషీమాతా రూపాం నిరంతరం
శ్రీ సంతోషీమాత ధ్యాయామి.

శ్లో॥ ఆవాహయామి దేవి త్వాం భక్తాభీష్ట శుభప్రదే
సురాసురవరైర్నితం పూజితాం సుమనోహరామ్
శ్రీ సంతోషిమాతా మావాహయామి.

శ్లో॥ రవికోటిప్రభే దేవి రత్నాభరణ భూషితే
రత్న సింహాసనం చారుదదామి ప్రతిగృహ్యతామ్
శ్రీ సంతో,ిమాతా దేవ్యై ఆసనం సమర్పయామి.

శ్లో॥ సురనారీభిరారాధ్యే గణనాథ సుపుత్రికే
మయాదత్తం గృహాణార్ఘ్యం త్రిలోకేశ నమోస్తుతే

శ్లో॥ పద్మపత్ర విశాలాక్షి సర్వమంగళదాయినీ
సంతోషిమాతా దేవీత్వం గృహాణాచమనీయకం
శ్రీ సంతోషిమాతా దేవ్యై ఆచమనీయం సమర్పయామి.

Telugu vratalu
www.greatertelugu.com

# శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

శ్లో॥ సకలభువన వంద్యే సర్వసౌఖ్య ప్రదాత్రివిశదశుభివిలాసే విఘ్నరాజస్య పుత్రిః
దదిమదుమ్నత యుక్తం క్షీరరంభా ఫలాఢ్యం సురుచిర మధుపర్కం గృహ్యతాందేవివందే
శ్రీ సంతోషిమాతా దేవ్యై మధుపర్కం సమర్పయామి.

శ్లో॥ సకలభువన వంద్యే సర్వసౌఖ్య ప్రదాత్రివిశదశుభివిలాసే విఘ్నరాజస్య పుత్రిః
దదిమదుమ్నత యుక్తం క్షీరరంభా ఫలాఢ్యం సురుచిర మధుపర్కం గృహ్యతాందేవివందే
శ్రీ సంతోషిమాతా దేవ్యై మధుపర్కం సమర్పయామి.

శ్లో॥ నరకిన్నెర గంధర్వ నాగయక్షాది పూజితే
పంచామృత స్నానమిదం స్వీకురుష్వ శుభ ప్రదే
శ్రీ సంతోషిమాతా దేవీం పంచామృతై స్నపయామి.

1) అప్యాయస్వ సమేతు తే విశ్వతస్సోమ వృష్ణియః భవా
వాజస్య సంగధే క్షీరేణ స్నపయామి (పాలు)

2) దదిక్రావణ్ణో అకార్షం, జిష్ణోరస్వస్య వాజినః సురభినో ముఖాకత్ప్రణ ఆయుగ్ ంషి
తారిషత్.
దధ్నా స్నపయామి (పెరుగు)

3) శుక్రమసి జ్యోతిరసి, తేజోసిదేవోవత్సవితోత్పునాత్వ
చ్ఛద్రేణ పవిత్రేణ వసోః సూర్య స్వరశ్మి౦ృభిః
మృతేన స్నపయామి (తేనె)

4) మధువాతా ఋతాయతీ మధుక్షరంతిం సిధవః మాధ్వీర్న
సంత్వోషధీ ॥ మధునాస్నపయామి (తేనె)

5) యాః ఫలినీర్యా ఆఫలా ఆపుష్పాయాశ్చ పుష్పిణిః బృహ
స్పతి ప్రసూతాస్తా నోముంచం త్వగ్ ం హనః
ఫలోదకేన స్నపయామి (కొబ్బరినీళ్ళు)

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య అహృతై రమలైర్జలైః
శుద్ధోదక స్నానమిదం సంతోషీదేవి గృహ్యతామ్
పంచామృత స్నానానంతరం శుద్ధోదకేన స్నపయామి.

శ్లో॥ ఇందుకూలం స్వీకురుష్వేథం స్వర్ణబిందు సమాయుతం
ఉత్తరీయం కందుకం చ సంతోషిదేవి సుప్రభే

Telugu vratalu
www.greatertelugu.com


శ్రీ సంతోషీమాతదేవ్యై కంచుకసహిత వస్త్రయుగ్మం సమర్పయామి.

శ్లో॥ కేయూర కంకణే దివ్యే హార నూపుర మేఖలా
భూషణా స్యమూల్యాని గృహతేణ సురవందితా

శ్రీ సంతోషిమాతా దేవ్యై ఆభరణాని సమర్పయామి.

శ్లో॥ చందనాగరు కర్పూర, కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం మహాదేవీ, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్

శ్రీ సంతోషిమాతాదేవ్యై దివ్యశ్రీ చందనం సమర్పయామి.

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాం స్తండులాన్ శుభాన్
శోభనాంశ్చ మయాదత్తాన్ స్వీకురుష్య దయానిధే ॥

శ్రీ సంతోషీమాతా దేవ్యై అక్షతాన్ సమర్పయామి.

శ్లో॥ మల్లికాశతపత్రైశ్చ జాజీ పున్నాగ చంపకైః
సుగంధి కుసుమైః పూజాం కరోమి ప్రతీగృహ్యతామ్ ॥

అథాంగ పూజా

ఓం దేవ్యై నమః పాదౌ పూజయామి
ఓం ఆద్యాయై నమః జానునీ పూజయామి
ఓం బశ్వర్యదాయిన్యై నమః గుల్ఫౌ పూజయామి
ఓం కరంభోరవే నమః ఊరూ పూజయామి
ఓం ఈశ్వర్యై నమః కటిం పూజయామి
ఓంకారరూపిణ్యై నమః జఘన పూజయామి
ఓం భక్తవత్సలాయై నమః కటిం పూజయామి
ఓం గజాననపుత్రికాయై నమః నాభిం పూజయామి
ఓం కరాళ రూపాయై నమః ఉదరం పూజయామి
ఓం దయాహృదయాయై నమః వక్షస్థలం పూజయామి
ఓం కంబుకంఠ్యై నమః కంఠం పూజయామి
ఓం చంద్రముఖ్యై నమః ముఖం పూజయామి
ఓం కమలనేత్రాయై నమః నేత్రే పూజయామి
ఓం చిద్రూపిణ్యై నమః శ్రోత్రే పూజయామి

Telugu vratalu
www.greatertelugu.com



ఓం గుడప్రియాయై నమః హస్తౌ పూజయామి

ఓం సురపూజితాయై నమః శిరః పూజయామి

శ్రీ సంతోషిమాతా దేవ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.

అష్టోత్తర శతనామావళి

మొదట ఓం హ్రైం హ్రీం శ్రీం అనియు - చివర నమః అనియు చదువుకొనవలెను.

ఓం హ్రైం హ్రీం శ్రీం జగన్మాతయై నమః

ఓం సవితాయై నమః

ఓం లీలారూపాయై నమః

ఓం లాస్యానందరూపాయై నమః

ఓం హావభావవరన్యై నమః

ఓం అమ్మణ్యై నమః

ఓం అభయంకర్యై నమః

ఓం అమృతపాణిన్యై నమః

ఓం అద్భుతపాణిన్యై నమః

ఓం చమత్కారవల్లర్యై నమః

ఓం చాతుర్యవిభాసిన్యై నమః

ఓం వివేకప్రజ్ఞాన రూపాయై నమః

ఓం విబుధరూపాయై నమః

ఓం స్వాతావిర్భూతాయై నమః

ఓం విశ్వామిత్రవందిన్యై నమః

ఓం పద్మప్రసూతాయై నమః

ఓం పద్మప్రియాయై నమః

ఓం పద్మపుత్రికాయై నమః

ఓం బారద్వాజగోత్రపావన్యై నమః

ఓం శృంగార వేష సంపన్నాయై నమః

ఓం సంగీతానందరూపాయై నమః

ఓం సంగీత మధురామోదాయై నమః

Telugu vratalu
www.greatertelugu.com


ఓం సంగీత ప్రియాయై నమః

ఓం కుసుమప్రియాయై నమః

ఓం మధుర ప్రియాయై నమః

ఓం భాషాయోషాణ్యై నమః

ఓం సంతుష్టమానసిన్యై నమః

ఓం సర్వజనప్రియంకర్యై నమః

ఓం అలంకారవిభూషిణ్యై నమః

ఓం అనంతనాట్య రూపాయై నమః

ఓం ఆనంద నాట్యనందిన్యై నమః

ఓం హంసనృత్యగమన్యై నమః

ఓం చిద్విలాసిన్యై నమః

ఓం విలాసరూపాయై నమః

ఓం భర్తృరూపాయై నమః

ఓం మాతృరూపిణ్యై నమః

ఓం అష్టాదశ వర్ణ్యద్భూతాయై నమః

ఓం భక్తిస్వరూపాయై నమః

ఓం మహాయోగరూపాయై నమః

ఓం మహామాయారూపాయై నమః

ఓం యుక్తిస్వరూపాయై నమః

ఓం శక్తిస్వరూపాయై నమః

ఓం సుధీర లలితరూపాయై నమః

ఓం సుధామృతవర్షరూపాయై నమః

ఓం విద్యావినోదిన్యై నమః

ఓం కవయిత్ర్యై నమః

ఓం దైవజ్ఞ్యై నమః

ఓం కాలరూపిణ్యై నమః

ఓం సంకుచిత విదూరిణ్యై నమః

Telugu vratalu
www.greatertelugu.com



ఓం ఇష్టజన ప్రియాయై నమః

ఓం సంతోషిణ్యే నమః

ఓం భృగువారజనితాయై నమః

ఓం కల్యాణవరూదిన్యై నమః

ఓం చిత్కళారూపిణ్యై నమః

ఓం బింబఫలాదరిణ్యే నమః

ఓం తాంబూలప్రియాయై నమః

ఓం నఖసింధూర రంజితాయై నమః

ఓం బంధుప్రియాపాలిన్యై నమః

ఓం మిత్రాహ్లాదకర్యై నమః

ఓం క్షీరదధిప్రియాయై నమః

ఓం మధుర భక్తి న్యై నమః

ఓం నవనీత ప్రియాయై నమః

ఓం సూక్ష్మశక్తిరూపాయై నమః

ఓం సూక్ష్మగ్రాహియై నమః

ఓం ధీ రూపిణ్యై నమః

ఓం తాతమాతలోలిన్యై నమః

ఓం మాలిన్యరహితాయై నమః

ఓం నవదుర్గారూపాయై నమః

ఓం నవనవశోభితాయై నమః

ఓం నలినాయై నమః

ఓం నవపదవిరూపిణ్యై నమః

ఓం సవసూత్ర శోభిన్యై నమః

ఓం నవరసరాగవిలోలిన్యై నమః

ఓం నవరత్న రూపాయై నమః

ఓం దుర్గ భరత్నా యై నమః

ఓం అదృష్టమాణిక్యరూపాయై నమః

Telugu vratalu
www.greatertelugu.com


ఓం నానాభరణాలంకృతాయై నమః

ఓం వస్త్రాలంకృతాయై నమః

ఓం నిత్యపాలంకృతాయై నమః

ఓం నిర్మలరూపాయై నమః

ఓం ప్రయోజిన్యై నమః

ఓం ప్రభాసంపన్నరూపాయై నమః

ఓం ప్రభురూపాయై నమః

ఓం మహారాణిరూపాయై నమః

ఓం అజ్ఞానాకారిణ్యై నమః

ఓం క్షణక్షణాలంకృత రూపాయై నమః

ఓం సూర్యసమప్రభారూపాయై నమః

ఓం దివ్యగ్రహరూపిణ్యై నమః

ఓం సవితారాధితలబ్ధాయై నమః

ఓం బాలానందలీలారూపాయై నమః

ఓం లీలాసుఖలొలినీరూపాయై నమః

ఓం రాజదర్భరూపితాయై నమః

ఓం రాజరాజసమానాయై నమః

ఓం సురాసురేశ్వరరూపాయై నమః

ఓం సుమంగల్యై నమః

ఓం శుభంకర్యై నమః

ఓం శుభలక్షణరూపాయై నమః

ఓం కృపావీక్షిణ్యై నమః

ఓం నిజభక్త సంరక్షిణ్యై నమః

ఓం నిజభక్త హృదయమణ్యై నమః

ఓం మదుర్భాషిణ్యై నమః

ఓం మృదుస్వరూపాయై నమః

ఓం లలితాంగిన్యై నమః

Telugu Vratalu
www.greatertelugu.com


ఓం రాగరంజిన్యై నమః
ఓం త్రిమూర్తిసోదర్యై నమః
ఓం కృష్ణప్రియాయై నమః
ఓం కృష్ణలాలస ప్రేమిన్యై నమః
ఓం సుధాకర రంజితే నమః
ఓం దివాకర క్షేమంకర్యై నమః
ఓం నృసింహ హృదయ నివాసిన్యై నమః
ఓం రఘుర్భగిన్యై నమః
ఓం నృసింహపాన్యై నమః
ఓం నృసింహ సేవితాయై నమః
ఓం శాస్త్రియబద్ధ మాంగల్యాయై నమః
ఓం వసిఆభిదాన్యై నమః
ఓం కామేశ్వరీపాలిత్యై నమః
ఓం మాతుల ప్రియాయై నమః
ఓం మాతుల శ్రేయోదాయిన్యై నమః
ఓం మాకుల మంజర్యై నమః
ఓం కామేశ లలితానందకర్యై నమః
ఓం రామపత్నీ సంహ్లాదిన్యై నమః
ఓం బాలపట్ల ప్రేమామృతవిద్యై నమః
ఓం గుప్తభార రూపాయై నమః
ఓం సుమనోహరరూపాయై నమః
ఓం సుప్రభాతతూపాయై నమః
ఓం సువధగామిన్యై నమః
ఓం మధుర మంజులాయై నమః
ఓం రసమంజర్యై నమః
ఓం నానాలంకార శోభిత రూపాయై నమః
ఓం జయవిజయే జయాయై నమః

Telugu vratalu
www.greatertelugu.com



ఓం క్షణక్షణోత్సాహితాయై నమః
ఓం శుభలక్షణలక్ష్మీరూపాయై నమః
ఓం జ్వాలారూపప్రభాయై నమః
ఓం జ్వాలితాజ్వాలిన్యై నమః
ఓం సూతప్రసూత్యై నమః
ఓం శుభప్రదరూపాయై నమః
ఓం లక్ష్మీసదలాస్యవిలాపిన్యై నమః
ఓం లక్ష్మీప్రదాత్యై నమః
ఓం అలక్ష్మీర్నిరోధితాయై నమః
ఓం శ్రీసూక్త ప్రియాయై నమః
ఓం రామాయణ గాయత్ర్యై నమః
ఓం మహాగాయత్రీరూపాయై నమః
ఓం మంగళప్రదాత్యై నమః
ఓం శుభార్చిన్యై నమః
ఓం శుభోజ్వలాంగిన్యై నమః
ఓం సుహాసిన్యై నమః
ఓం సరోజప్రియాయై నమః
ఓం సుదూరాయై నమః
ఓం లలితహృదయాయై నమః
ఓం వరవిధాతాయై నమః
ఓం వరరూపిణ్యై నమః
ఓం వీరాంగిన్యై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం వినియాశిత్యై నమః
ఓం దానప్రియంకర్యై నమః
ఓం భక్త జనరోలిన్యై నమః
ఓం శంకరపాదార్చిన్యై నమః

Telugu Vratalu
www.greatertelugu.com


శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఓం లలితస్తోత్ర ప్రియాయై నమః

ఓం నామపారాయణ ప్రీతాయై నమః

ఓం భక్త జనసులభాయై నమః

ఓం విజ్ఞానప్రదాయిన్యై నమః

ఓం వింధ్యామాలిన్యై నమః

ఓం సంధ్యార్చితప్రియాయై నమః

ఓం ఆచల హిమాచలమేరు వాహనాయై నమః

ఓం సంకల్పపూరణ్యై నమః

ఓం ముహూర్మొత్రసిద్దిన్యై నమః

ఓం విద్యుల్లతరూపాయై నమః

ఓం కోటికోటి సమప్రభాయై నమః

ఓం తిలక చిహ్నాంకితాయై నమః

ఓం అరుణారుణముఖాంభోజ్యై నమః

ఓం ముఖసింధూర తిలకశోభితా నమః

ఓం కుంకుమ రేఖాఫాలాయై నమః

ఓం కజ్జ నీశోభితలోచనాయై నమః

ఓం ప్రకాశలోచన్యై నమః

ఓం హరణలోచన్యై నమః

ఓం ప్రభావసంపన్న నేత్రాయై నమః

ఓం సర్వానందనయనాయై నమః

ఓం నవవధూరాపాయై నమః

ఓం ఓంకార హ్రీంకార క్లీంకారణ్యై నమః

ఓం బ్రహ్మాణ్యే నమః

ఓం సూర్యలోకస్థితాయై నమః

ఓం తేజోవివర్జిన్యై నమః

ఓం పరమాణుగర్భతాయై నమః

ఓం సుప్రభాత దర్శన సుఖాయై నమః

Telugu vratalu
www.greatertelugu.com


# శ్రీ సంతోషిమాతా పూజాకల్పము

## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఓం ఉషఃకాల దర్శన మాత్రేణ ధనప్రదాయై నమః

ఓం సర్వశుభ ఫలప్రదాతాయై నమః

ఓం సర్వాకర్షణకారిణ్యై నమః

ఓం సర్వజగద్వశ్యకార్యై నమః

ఓం క్రియాశక్తిరూపాయై నమః

ఓం చైతన్యరూపాయై నమః

ఓం విశ్వామిత్ర వంశోద్భారణ్యై నమః

ఓం జగన్మాత సవితారూపాయై నమః

ఓం యోగయోగిన్యై నమః

ఓం సంజీవిన్యై నమః

ఓం ప్రబోధిన్యై నమః

నానావిధ పరిమళ పుష్పాణి పూజయామి,

అష్టోత్తర శతనామ పూజావళీ సంపూర్ణం.

శ్లో॥ వనస్పత్యుర్భ వైః సుంగధి సుమనోహరైః

దశాంగ గుగ్గురోపేతై రూపం సంతోషి గృహ్యతామ్

శ్రీ సంతోషిమాతృదేవ్యై ధూపమాఘ్రాపయామి.

శ్లో॥ సౌఖ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినాయోజితం ప్రియమ్

గృహాణదేవి సంతోషి దీపం దాస్యామి స్వీకురు

శ్రీ సంతోషిమాతా దేవ్యై దీపం దర్శయామి

ధూప దీపానంతర మాచమనీయం సమర్పయామి.

శ్లో॥ చతుర్కైర్గుడ సంయుక్తైర్మధురం హృదయంగమమ్

సంతోషీమాతాదేవి త్వం నైవేద్యం ప్రతిగృహ్యతామ్

శ్రీ సంతోషిమాతా దేవ్యై నైవేద్యం సమర్పయామి.

కాత్యాయనాయ విద్మహే

కన్యాకుమారి ధీమహి

తన్నో దుర్గిః ప్రచోదయాత్

పూర్వాపోశనం సమర్పయామి.

Telugu vratalu
www.greatertelugu.com


శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఓం భూర్భువః సువః ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ ఓం ప్రాణాయ స్వాహా ఓం అపానాయ స్వాహా ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదానాయ స్వాహా ఓం సమానాయ స్వాహా ఓం బ్రహ్మణే స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. ఉత్తరాపోశనం సమర్పయామి. హస్త ప్రక్షాళన జలం సమర్పయామి.

శ్లో॥ పూగీఫల సమాయుక్తం తాంబూలే దశ సంయుతమ్
ముక్తాచూర్ణేన సంయుక్త తాంబూలం దేవీ !స్వీకురు
శ్రీ సంతోషీమాతా దేవ్యై నీరాజనం సమర్పయామి.

శ్లో॥ బహువర్తి సమాయుక్తం సుమంగళం సుశోభితమ్
నీరాజనం మయాదత్తం సంతోషీదేవి స్వీకురు
శ్రీ సంతోషీమాతా దేవ్యై నీరాజనం సమర్పయామి.

శ్లో॥ సర్వమంగళ సౌభాగ్య భోగభాగ్య ప్రదాయిని
సంతోషమాతాదేవీ !త్వంగృహ్యతాం మంత్రపుష్పకమ్.
శ్రీ సంతోషిమాతా దేవ్యై నమః మంత్రపుష్పం సమర్పయామి. అనేక నమస్కారాన్ సమర్పయామి.

శుభమస్తు అవిఘ్నమస్తు అష్టోత్తర శ్రీ సంతోషి రూపాదేవి వ్రతకథ
శంకరునితో గౌరి మాట్లాడుతున్న సందర్భంలో ఇలా అన్నది. నాదా!కాపురంలో దంపతులు పలు కష్టాలను ఎదుర్కొనుచూ గత్యంతరం లేక అలా బాధలను అనుభవిస్తూనే వుంటున్నారు. మనిషి జీవనంలో కోరుకునేది సంతోషంకాని దాన్ని పొందజాలకున్నారు మానవులు. అది లభించడం ఎలాగో సెలవీయండి అనగా చంద్రశేఖరుడు ఇలా అన్నాడు.
పార్వతీ!మనుష్యుడు సంతోషాన్ని పొందడానికి సంతోషరూపాదేవి యొక్క వ్రతాన్ని ఆచరించాలి.
స్వామీ!ఆ వ్రతాన్ని గురించి, ఆ సంతోషరూపాదేవిని గురించి వివరించి చెప్పండి.
పార్వతీ!ఈ లోకంలో సంతోషం పొందడం అందరి లక్ష్యమును అయితే ఆ సంతోషాన్ని కల్పించే అంబయొక్క రూపాన్ని సంతోషరూపాదేవి అంటారు. ఆ శక్తి స్వరూపిణి భిన్నరూపాల్లో దర్శనమిచ్చి మన కష్టాలను తీర్చి మనకు పలురకాలుగా

Telugu vratalu
www.greatertelugu.com


సాయపడుచుండును. మానవులెందరో సంసార కష్టాలను పోగొట్టుకోడానికి దేవిని అర్చించి తమ కోరికలను పొందుతున్నారు.

"ఆ తల్లి అంత గొప్పదా స్వామి"!అని అడిగింది గిరిజ. "ఔను ఆ శక్తిని గురించి చెప్తాను వినుమరి"అని శంకరుడు యిలా చెప్పాడు.

ఆ గొప్పశక్తి. ఆ శక్తియొక్క రూపాలు చాలా రకాలుగా ఉంటున్నాయి. ఈ లోకంలో కోరినవారికి సంతోషంకోసం సంతోషరూపాదేవిగా అలాగే దర్శనమిస్తోంది. శక్తియే దేవి. ఆమెను దర్శించడానికి శ్రద్ధ మొదటిమెట్టు. ఆమె రూపమే శ్రద్ధ. ఆ శ్రద్ధయే ప్రేమ ప్రేమ అనేది హృదయభావం. ఆ ప్రేమవలన సంసారం పెరుగుతోంది. ప్రేమ ఒక మహాశక్తి. ఆ శక్తిని దర్శించాలనివుంటే పవిత్రమైన ప్రేమవుండాలి ఎందుచేతనంటే సంతోషరూపాదేవి ఆ ప్రేమస్వరూపమే కనుక. ఆ ప్రేమ మహత్తును గురించి నీకోకధ వినిపించుతాను విను గౌరీ !

"చెప్పండి స్వామీ!"అని అంది గౌరి.

జయవిజయుల వృత్తాంతము

జయవిజయములను వారు శ్రీహరియొక్క ద్వారపాలకులు, మునుల శాపం కారణంగా వారు ఈ లోకంలో రావణ కుంభకర్ణులుగా పుట్టాల్సి వుంది. కాని శాపములు మరలించవలసిందని వారు లక్ష్మీనారాయణులను పలు ప్రార్ధనలుచేసి వేడుకొన్నారు. వారి ప్రార్ధనలకు సంతోషించి లక్ష్మీ నారాయణులు ప్రత్యక్షమై యిలా చెప్పినారు. జయవిజయులారా!మీ కోరిక మాకు తెలుసు. మీరు శాపవిముక్తులు కావాలంటే రావణ కుంభకర్ణులుగా జన్మించండి. నేను రాముడుగా దశరధునికి జన్మించి తదనంతరం మిమ్ము వధించి నావద్దకు చేర్చుకుంటాను. మీకు నాయందుగల ప్రేమయే ఇందుకు కారణం అని వారంతర్ధానం చెందారు.

అనంతరం లక్ష్మీనారాయణులు సీతారాములుగానూ, జయ విజయులు రావణ కుంభకర్ణులుగా జన్మించారు. వారిలోని ప్రగాఢ ప్రేమ సీతారూపం, ఆమెను అపహరించి తెచ్చిన కారణం వారిని రాముడు సంహరించాడు. ఈ విధంగా ప్రేమవలన జయవిజయులు శాపవిముక్తులైనారు. ప్రేమతత్త్వమే అంతటిది.

నాధా!ఇప్పుడు సంతోషరూపాదేవి ఎవరినైనా కరుణించినదా అలా కరుణించితే అట్టి కధను చెప్పండి.

Telugu vratalu
www.greatertelugu.com


శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఉమాదేవీ!ఆ దేవి కరుణించిన కథను చెప్పాను శ్రద్ధగా విను.

దేవి కరుణించిన కథ

పూర్వం "శుభ"అనే పట్టణంలో ఒక వృద్ధురాలు ఉండేది. ఆమెకు పుత్రులు ఏడుగురు ఉండేవారు. వారిలో శ్రీకరుడు ఆ తల్లికి ఆఖరి పుత్రుడు. ఏ సంపాదనాలేక కూర్చుని తింటూండేవాడు. అతనికి కొంతకాలం అయిన తర్వాత వివాహం జరిగింది. సంపాదనలేని కారణముగా అతన్నీ అతని భార్యని చాలా చులకనగా చూసేవారు. చివరికి అతని తల్లికూడా అతన్ని చిన్నచూపుతోనే చూచేది. సంపాదనపరులైన కుమారులకు మంచిపదార్ధములను వండి శుచిగా భోజనము వడ్డించేది. వారందరూ తినివేయగా మిగిలిన పదార్థాలను జాగ్రత్తగా తీసిదానిలో శ్రీకరునికి భోజనం వడ్డించేది. తెలివిగల శ్రీకరుని యిల్లాలు ఈ సంగతిని కనిపెట్టి శ్రీకరునికి జరుగుతూన్న అన్యాయాన్ని గురించి చెప్పింది. తన భార్య మాటలలోని సత్యం తెలుసుకోవాలని ఒకనాడు మ్రాగన్నుగా నిద్రపోతున్నట్లు నటిస్తూ వంట యింట్లో పరున్నాడు. భార్య చెప్పినవిషయం నిజం అని కనుగొన్న శ్రీకరుడు తానుకూడా ప్రయోజకుడు కావాలనీ పరాయివూరు వెళ్ళి డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. అందుకనుగుణంగా మూటాముళ్ళు కట్టుకొని ప్రయాణమై భార్యచెంతకు నడిచి తన ప్రయాణము విషయం ఆమెకుచెప్పాడు. ఆ ప్రయత్నానికి ఆమె సంతోషించింది. తనులేనిసమయంలో తనజ్ఞాపకార్ధాన్ని కోరగా సతీమణి శ్రీకరుడు తనచేతినున్న ఉంగరముఇచ్చి నీజ్ఞాపకచిహ్నంగా నాకేమైనా యాయమని భర్త అడిగాడు ఆ సమయంలో తాను కుట్టుకుంటూన్న పాతరవికని తన ప్రేమ చిహ్నంగా యిచ్చింది. అది తీసుకొని శ్రీకరుడు దూరదేశానికి ప్రయాణమై వెళ్ళాడు. సాయంకాలానికి ఒక గ్రామంచేరి అక్కడగల లోకేశ్వరి గుడిలో నిద్రించాడు. అతడు ఉదయముననేలేచి తిరిగి ప్రయాణం ఆరంభించడానికి ముందుగా ఆలయ దేవిని హృదయపూర్వకంగా స్తుతించాడు, ఆమెయొక్క సంతోష విగ్రహాన్ని చూసాడు. సంతోషం మాతా అనుకుంటుండగా జయ ఘంటరవళీ వినిపించింది. ఆమె అనుగ్రహం కలిగిందని గ్రహించుకున్న శ్రీకరుడు వర్ధమానమను పట్టణంచేరి ఒక షాహుకారు వద్దకుపోయి పని చూపమని అడిగాడు. ఆ శ్రేష్టి పనినిబట్టి వేతనం యిస్తానని చెప్పగా ఆశ్రేష్టి వద్ద పని చేయసాగాడు.

Telugu vratalu
www.greatertelugu.com



## శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

శ్రీకరుడు శ్రేష్ఠి దగ్గర విశ్వాసంగా గౌరవం కలిగి అణుకువగా ప్రవర్తించి సేవకులలో మిన్న అనిపించుకునేలా ఉంటాన్నాడు. ఉదయముననే మాతని ప్రార్థించుకొని దుకాణానికి వెళ్ళి చాకిరీ చేస్తుండేవాడు. అతని పనితీరుని గమనించి ఆశ్రేష్ఠి అతనికి వేతనం అందరికంటే ఎక్కువగా యిచ్చి అతన్ని మెచ్చుకున్నాడు. ఆ విధంగా ఆ షాహుకారువద్ద ఉంటూండగా పదియేళ్ళు గడిచాయి. అనంతరం ఆ దుకాణదారు వ్యాధి గ్రస్థుడై తనదేశం బోవాలని నిశ్చయించుకొని ఆ దుకాణాన్ని శ్రీకరుని కిచ్చి తన దేశానికి వెళ్ళిపోయాడు. ఇక్కడ శ్రీకరుడు దుకాణం యజమానిగా పనులు సాగించుకుంటున్నాడు.

తన యింటివద్ద భార్య చాలాపాట్లు పడుతోంది. ఇంటి చాకిరీ అంతా ఆమెయే చేస్తోంది. బావిదగ్గరపడి నీళ్ళుతోడుతూ వంటపాత్రలు తోముతూ దాసిలా పాపం హీనంగా బ్రతుకుతోంది.

రోజు రోజూ ఊరు వెలుపలగల చిట్టడవిలో కట్టెలుకొట్టి ఇంటికి తెచ్చి వంట చేస్తూండేది. వాటిని అమ్ముకొని కొద్దిగా డబ్బులు సంపాదించుకొని బ్రతుకుతోంది. ఒకరోజున కట్టెలమోపు నెత్తిన పెట్టుకువస్తూండగా దారి తప్పిపోయింది.

అతని యిల్లాలు కట్టెలమోపుతో యింటికి దారితప్పి నడుస్తుండగా మార్గమధ్యంలో కొందరు పుణ్యస్త్రీలు వ్రతం చెయ్యడం చూసింది. వారిని ప్రశ్నించాలని కోరి అడిగింది. "ఓ పుణ్యాంగనలారా!మీరిక్కడ ఏదో వ్రతం చేస్తున్నట్లున్నారు. ఎవరాదేవి?ఈమెను సేవించిన ఏ ఫలితం కలుగునో చెప్పరుదురు!అని ఆమె అడిగింది. వారు ఇలా చెప్పసాగారు.

ఓ మంగళప్రదులారా!ఈ దేవి సంతోషిమాత. శుక్రవారంనాడు ఈ వ్రతంచేస్తే ఆ దేవి సకల భాగ్యాలూ ప్రసాదిస్తుంది అన్నారా స్త్రీలు ఓ పుణ్యస్త్రీల్లారా!ఆ వ్రతవిధానం గురించి నాకు చెప్పుదురూ!అని ఆమె అడిగింది. వారు యిలా చెప్పసాగారు.

సంతోషిమాత వ్రత విధానము విను. ఈ వ్రతం చేసేవారు శుక్రవారం యధాశక్తిగా 5 పైసలో, పావలానో అర్ధరూపాయో ఇచ్చి బెల్లం, పేలాలు సంపదించి వాటిని మూడు వంతులు చేయాలి, ఆరాధనా వేదికను అలంకరించి అందు ఆ విగ్రహాన్నో, పటాన్నో నిలిపి ఆ ప్రక్క తీర్థజలంతో నిండిన కలశాన్ని ఉంచి, దీపాన్ని వెలిగించాలి. మూడుభాగాల పేలాల మిశ్రమంలోంచి ఒకభాగం కలశం మీద, రెండోభాగం చేతిలోనూ

Telugu vratalu
www.greatertelugu.com


ఉంచుకొని మూడోవంతుని ఆ దేవికి నివేదించాలి. ఆ అంబను సంతోషిమాతగా, మహాదేవిగా, మహాలక్ష్మిగా, ఆదిశక్తిగా, ఆనందరూపిణిగా, జ్యోతిర్మయిగా, నిత్యకళ్యాణిగా తలచి షోడశోపచార పద్ధతి ఆరాధించాలి. అతి భక్తిగా ఈ పూజను జరపాలి అని చెప్పారు.

ఈ రోజున నా అదృష్టం పండింది. ఈ దేవీవ్రతం కనులారా చూచెభాగ్యం కలిగింది అని అనుకుంటూ లోకమాతకు నమస్కరించి తాను కూడా యీ వ్రతము చేయాలనుకొన్నది. అంతలో ఆమెతో పుణ్యస్త్రీ ఇలా అంది. ఓ పుణ్యవరులారా!ఇలా చూడు యీ వ్రతాన్ని చాలా నిష్టగా భక్తి శ్రద్ధలతో ఆచరించాలి. దీని ఫలితంకూడా చెప్తాను విను.

సంతోషరూపాంబ వ్రతము చేసినవారు ఎటువంటి కష్టాన్నయినా దాటుతారు. బీదతనం ఉండదు. అనుకున్నపని సాధ్యపడుతుంది. వికలమయిన మనస్సు కుదుటపడుతుంది. సంతోషము లభిస్తుంది. మనోభీష్టం నెరవేరుతుంది. బిడ్డలు లేనివారికి బిడ్డలు కలుగుతారు. దేవి దయవలన అధికారుల ప్రశంసలూ కార్యసాధన జరుగుతుంది.

విద్య కోరేవారికి విద్య వలచినవారితో పెండ్లి జరగడం న్యాయసాధన, కార్యవిజయం, విరోధుల వలన కడగండ్లు తప్పుతాయి. అన్నిరకాల బాధలనుండి విముక్తిని కలిగించి సంతోషాన్ని కలిగించేది. కనుక సంతోషరూపాదేవి అని సార్ధకనామం కలిగివుంది.

అలా ఆ సుమంగళి చెప్పిన కధను విని ఆ దేవికి తిరిగి నమస్కరించి కట్టెల కట్టతో నెత్తిదు బరువును మోస్తూ దారిలో ఒకరికి ఆ కట్టెలను అమ్మి వచ్చిన ధనముతో బెల్లము, పేలాలు తీసుకుని దేవిని తలుచుకుంటూ ముందుకు సాగి నడవసాగింది. తానుకూడా ఆ వ్రతంచేసి అంబదయ పొందాలని అనుకుంటూ నడుస్తుండగా దారిలో ఒక ఆలయం కనబడింది. అచ్చటకు వెళ్ళి దేవిముందు పువ్వులు అక్షతలు ప్రసాదాలు ఉంచి యధాశక్తిగా సంతోషరూపాదేవికి భక్తిశ్రద్ధలతో నిష్టగా అర్చన చేసింది, యధావిధిగా వ్రతవిధానం జరిపింది.

ఆమె వ్రతం ఆచరించేవేళ పులుపు వర్జించింది. ఇతరులకు దక్షిణ వేయక ప్రతిశుక్రవారం వ్రతం ఆచరించి దేవి కధను చదువుకునేది. ఏడు శుక్రవారములు అలా ఆచరించింది. ఆ తరువాత ఉద్యాపన చేసింది.

Telugu vratalu
www.greatertelugu.com



ఉంచుకొని మూడోవంతుని ఆ దేవికి నివేదించాలి. ఆ అంబను సంతోషిమాతగా, మహాదేవిగా, మహాలక్ష్మిగా, అదిశక్తిగా, ఆనందరూపిణిగా, జ్యోతిర్మయిగా, నిత్యకళ్యాణిగా తలచి షోడశోపచార పద్ధతి ఆరాధించాలి. అతి భక్తిగా ఈ పూజను జరపాలి అని చెప్పారు.

ఈ రోజున నా అదృష్టం పండింది. ఈ దేవీవ్రతం కనులారా చూచెభాగ్యం కలిగింది అని అనుకుంటూ లోకమాతకు నమస్కరించి తాను కూడా యీ వ్రతము చేయాలనుకొన్నది. అంతలో ఆమెతో పుణ్యస్త్రీ ఇలా అంది. ఓ పుణ్యవరులారా!ఇలా చూడు యీ వ్రతాన్ని చాలా నిష్ఠగా భక్తి శ్రద్ధలతో ఆచరించాలి. దీని ఫలితంకూడా చెప్తాను విను.

సంతోషరూపాంబ వ్రతము చేసినవారు ఎటువంటి కష్టాన్నయినా దాటుతారు. బీదతనం ఉండదు. అనుకున్నపని సాధ్యపడుతుంది. వికలమయిన మనస్సు కుదుటపడుతుంది. సంతోషము లభిస్తుంది. మనోభీష్టం నెరవేరుతుంది. బిడ్డలు లేనివారికి బిడ్డలు కలుగుతారు. దేవి దయవలన అధికారుల ప్రశంసలూ కార్యసాధన జరుగుతుంది.

విద్య కోరేవారికి విద్య వలచినవారితో పెండ్లి జరగడం న్యాయసాధన, కార్యవిజయం, విరోధుల వలన కడగండ్లు తప్పుతాయి. అన్నికాల బాధలనుండి విముక్తిని కలిగించి సంతోషాన్ని కలిగించేది. కనుక సంతోషరూపాదేవి అని సార్ధకనామం కలిగివుంది.

అలా ఆ సుమంగళి చెప్పిన కధను విని ఆ దేవికి తిరిగి నమస్కరించి కట్టెల కట్టతో నెత్తిడు బరువును మోస్తూ దారిలో ఒకరికి ఆ కట్టెలను అమ్మి వచ్చిన ధనముతో బెల్లము, పేలాలు తీసుకుని దేవిని తలుచుకుంటూ ముందుకు సాగి నడవసాగింది. తానుకూడా ఆ వ్రతంచేసి అంబదయ పొందాలని అనుకుంటూ నడుస్తుండగా దారిలో ఒక ఆలయం కనబడింది. అచ్చటకు వెళ్ళి దేవిముందు పువ్వులు అక్షతలు ప్రసాదాలు ఉంచి యధాశక్తిగా సంతోషరూపాదేవికి భక్తిశ్రద్ధలతో నిష్ఠగా అర్చన చేసింది, యధావిధిగా వ్రతవిధానం జరిపింది.

ఆమె వ్రతం ఆచరించేవేళ పులుపు వర్జించింది. ఇతరులకు దక్షిణ వేయక ప్రతిశుక్రవారం వ్రతం ఆచరించి దేవి కధను చదువుకునేది. ఏడు శుక్రవారములు అలా ఆచరించింది. ఆ తరువాత ఉద్యాపన చేసింది.

Telugu vratalu
www.greatertelugu.com



ఒకనాడు గాఢంగా నిద్రపోతున్నాడు. అటువంటి సమయములో ఒక స్వప్నం కలిగినది. శ్రీకరునికి ఆ స్వప్నములో రూపాదేవి దర్శనమిచ్చి ఓబిడ్డా !మేలుకో అన్నమాటలు వినిపించాయి. వెంటనే భయకంపితుడు అయ్యాడు శ్రీకరుడు.దేవీ సకలంకారాలతో దర్శనమివ్వగానే శ్రీకరుడు జాజ్వల్యమానంగా మెరిసిపోతూ కనబడుతూన్న దేవిని చూసి దిగ్భ్రాంతుడయినాడు. ఆమెనుంచి మాటలు యిలావినబడ్డాయి.ఓ మానవా !ఇదికలకాదు నువ్వు కంగారుపడకు. సావధానుడై వుండు. నేను చెప్పేది శ్రద్ధగా విను నీ సిరిసంపదలకు కారణము ఎవరో తెలుసా ?ఒకనాడు నేను నిన్నుఆశీర్వదించాను. నాటినుంచీ నీభాగ్యం ఉచ్ఛదశనందుకుంది. అంతేకాదునీ భార్య సంతోషిమాత వ్రతంచేసి ప్రతినిత్యం నా దర్శనంచేస్తూ నా ధ్యానంలో నిమగ్నురాలైంది. ఇక పతిదర్శన భాగ్యాన్ని కలిగించమని కోరుతోంది.నువ్వులాలసింపక వెంటనే ఆమెను అదుకో లేదా నా కారణంగా ప్రాప్తించిన ఈ సిరిసంపదలుఅనతికాలంలోనే నా దయకు దూరమై నశించిపోతాయి అని ఆ దేవి అంతర్ధానమైనది.

శ్రీకరుడు ఈసారి సావధానంగా జరిగిన కధనంతనూ తిరిగి తిరిగి విమర్శించుకున్నాడు. తాను వ్యాపారబంధనాలలో చిక్కుపడి వున్నాడు. హఠాత్తుగా ఎలాపోగలనా అని దేవి ఆజ్ఞను ఎలా నెరవేర్చడమా అని యాచించుతూ అట్లే మిగిలిన రాత్రి గడిపాడు. ఉదయాన్నే లేచి స్నేహితులతోను, శ్రేయోభిలాషులతోను జరిగిన విషయాన్ని వివరించి కర్తవ్యం ఏమిటా అని వారితో ఆలోచించసాగాడు. చివరకు తానొక నిర్ణయానికి వచ్చాడు. అది దుకాణాన్ని ఇతరులకు అమ్మి ఆ వచ్చిన ధనంతో తన ఊరికి ప్రయాణమై వెళ్ళడం ఉత్తమమని భావించాడు. తన మిత్రులూ, వ్యాపారస్తులూ కూడా అట్లే సలహాయిచ్చారు. దేవి ఆజ్ఞను మీరవద్దని త్వరగా కర్తవ్యానికి దిగి తన ఊరికి బయలుదేరమని తన హితకాములు చెప్పగా తన దుకాణాన్ని ధనికునికి అమ్మివేసాడు. లెక్కలనుచూసి అప్పులు వసూలుచేసుకుని రావలసినది సొమ్ము అంతా పుచ్చుకొని మిత్రులందరివద్ద సెలవు తీసుకొని తన యిల్లాలి దగ్గరకు బయలుదేరాడు.

సంతోషిమాత నీభర్త అచిరకాలంలో నిన్ను చూడడానికి వస్తున్నాడని ఆమెకు స్వప్నంలో దర్శనమిచ్చి తెలిపింది. భర్త గుమ్మంలోకి రాగానే "అత్తా!ఆహారంపెట్టు ఆకలిగా ఉంది. నీరు ఇవ్వు దాహంగా ఉంది, మోపుదించు అని అరవమంది దేవి.శ్రీకరుడు తన పట్టణానికి వస్తుండగా ఒక ఆలయ సమీపానికి వచ్చేసరికి కట్టెలమోపుకనబడింది. దాన్ని చూడగానే

Telugu vratalu
www.greatertelugu.com



భార్యపై ప్రేమ పెల్లుబికింది. ఆ కట్టెలతో అన్నం వండుకుతిని విశ్రమించి తిరిగి ఇంటికి బయలుదేరాడు.భర్త ఇంటికి రాగానే దేవి చెప్పినట్లు చేసింది.దాంతో శ్రీకరుడు అతనిభార్య ఒకర్ని ఒకరుపోల్చుకొని ఒక క్రొత్తయింటిని నిర్మించుకొని దేవి దయవలన సుఖంగా వున్నందుకుసంతోషించారు. తన తోటికోడళ్ళు తనచేత పులుపు తినిపించి తనకు వ్రతభంగం జరిపితిరిగి కష్టాలలో తనని వేధించినందుకు చాలా పశ్చాత్తాపపడ్డారు. తాను పులుపు తిన్నందుకు ఫలితంగా తన భర్తని రాజభటులు ఆదాయపుపన్ను కట్టమని నిర్బంధించారు.శ్రీకరుడు ఆదాయంపన్ను కట్టి బంధవిముక్తుడై తిరిగివచ్చి తన భార్యను కలిపినందుకు అందరూ సంతోషించారు.ఏచీకూ చింతాలేక ఇల్లు ఆనందమందిరమై బంధువులతోను మిత్రులతోను కళకళలాడుతోంది.అలా ఉంటున్న ఆ రోజులలో శ్రీకరుని భార్యని సంతోషరూపా దేవి భక్తిని పరీక్షింపగోరిమారువేషంలో ఆ ఇంటి దరిదాపులకు చేరుకుంది.

ఆమెవేషం చాలా హేయంగా జుగుప్సాకరంగా వుంది. ఒకచేతిలో లెల్లం , ఇంకొకచేతిలో పేలాలు వుంచుకొని నోట్లో వేసుకుంటూ చొంగ కార్చుకుంటు మురికిగుడ్డలతో ముష్టిదానిలా వుంది. ఆ వీధిలోని బాలకులందరూ పిచ్చిది పిచ్చిది అంటూ రాళ్ళు ఆమె పైకి రువ్వసాగారు.

ఆమెపై పడిన రాళ్ళన్నీ తన తోడికోడళ్ళపై కఠినంగా గాయపడేలా పడుతున్నాయి. తోడికోడళ్లు పిచ్చిదానిరాక తమ ఇంటిలోనికిలాగానే వుందని గ్రహించుకొని తలుపులూ, కిటికీలు భయంతో మూసుకొని ధైర్యముగా వున్నారు.

రూపామాయి ఒక్కసారి ఉగ్రాకృతిగా నేత్రాలనుంచి విస్ఫులింగాలు విదిలింది. ప్రళయకాల ఝుంఝుం ప్రభంజనం చెలరేగింది. దాంతో వారి ఇళ్ళ తలుపులూ, కిటికీ తలుపులూ భళ్ళుమని తెరుచుకుపోయాయి. ఆ పెనుగాలికి మనుష్యులుకూడా మశకాలు ఎగిరిపోసాగారు. ఈ భీకర వాతావరణాన్ని అర్థంచేసుకుని శ్రీకరుని భార్య ఒక్కసారి విలయతాండవంచేస్తున్న ఆ దూరపుదారిలో వున్న ఉన్మత్త వృద్ధస్త్రీ వైపు వెళ్ళింది. శ్రీకరుని భార్య ఆమె వద్దకు వెళ్ళి ఆ వృద్ధురాలి ముఖంలోకి చూసింది. ఆ వృద్ధురాలు యెవరో అర్థం చేసుకుంది. ఆమెలో ప్రస్ఫుటంగా రూపాదేవిని గమనించింది. ఆమెలోని దైవరూపాన్ని అర్థంచేసుకొని "నిన్ను బాధించినందుకు క్షమించుదేవీ !నేనిన్ను మరువను, పరీక్షింపవచ్చునా తల్లీ !

Telugu vratalu
www.greatertelugu.com



శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

ఇదిగో నానమస్కారములు గైకొనుము. నేను నీ భక్తురాలిని అపచారాలను విస్మరించి నన్ను క్షమించు"అని వేడుకొనగా ఆ వృద్ధురాలి రూపంలోవున్న రూపాదేవిచిరునవ్వుతో మాయమైంది. తన తోటికోడళ్ళు ఈ దుర్ఘటన జరిగిన తరువాత వారిలో ఆసూయ పెరిగిపోయింది. దాంతో శ్రీకర దంపతుల కుటుంబాన్ని బాధలపాలు చేయాలని తోటికోడళ్ళుపన్నాగాలు మొదలుపెట్టారు. వారు నవ్వుతూ అప్యాయత నటిస్తూ శ్రీకరుని భార్యకువిషంకలిపిన పాలు యిచ్చారు. ఆమె ఆ పాలను త్రాగడానికి ఉద్యుక్తురాలై నుండగా అంతలో భర్తవచ్చి ఆమెను పిలిచాడు. ఆ కేకవిని భార్య పాలపాత్రను అక్కడుంచి పరుగున శ్రీకరుని వద్దకు వెళ్ళినది. అంతట పెద్దతోటికోడలి కొడుకు చప్పున అక్కడికిపరుగున ఆయాసపడుతూవచ్చి స్వచ్ఛంగా కనబడుతున్న పాలు గమ్మున త్రాగేసాడు. వెంటనే విషప్రభావంవలన క్రిందపడి మరణించాడు. ఆ దృశ్యంచూస్తున్న తోడికోడళ్ళు ఒక్కసారి రోధనధ్వనులు చేయసాగారు.ఆ ఆక్రందనలతోపలుదుర్భాషలతో శ్రీకరుని భార్యను ఆడిపోయడం మొదలుపెట్టారుఆ మండువా లోగిలంతా ఏడ్పులు, పెడబొబ్బలతో మారుమ్రోగ నారంభించింది.తోడికోడళ్ళు శ్రీకరుని భార్యను శాపనార్థాలు తిట్లు చివాట్లు పెడుతూ ఏడుస్తూంటే భర్తలు ఊరుకోలేక శ్రీకరునిపైకి పెద్దకర్ర కోపముతో విసిరాడు. అది గురితప్పి ప్రక్కనేవున్న కడవపైపడి అది భళ్ళున బ్రద్దలై పోయింది. అనంతరం శ్రీకరుని భార్యనుకొట్టడానికి ప్రయత్నించగా క్రిందజారిపడిపోయాడు. ఒక భర్త ఏమీ అర్థంకాని పరిస్థితిఏర్పడింది.

శ్రీకరుడు అతనిభార్య నిశ్చేష్టులై రూపాదేవి దయవలన కొయ్యబొమ్మల్లా నిల్చుండిపోయారు. ఏంతోచక సంతోషిమాత పాదాల చెంతకు వెళ్ళి అమ్మా !అమాయకులం నిర్దోషులం రక్షించు అని వేడుకొనగా అంబ తన మహత్తు కనబరిచింది. క్రింద చచ్చిపడిన బాలకుడు శ్రీకరుని భార్య పార్థన మేరకు బ్రతికిలేచాడు. పిన్ని కిచ్చిన పాలు నేనుత్రాగి యిలా పడిపోయాననడంతో అందరూ శ్రీకరుని భార్య నిర్దోషి అని తీర్మానించారు. విషం కలిపిన తోటికోడలు వెంటనే రూపాదేవి ప్రభావంవలన నేనే విషం కలిపానని ఒప్పుకుని రూపాదేవిముందు లెంపలువేసుకొని క్షమాపణ వేడింది. ఇదంతా సంతోషిమాత లీల అని గమనించిన శ్రీకరుని ధర్మపత్ని ఒక్కసారి రూపాదేవిని స్తుతీద్దాం అని రూపాదేవిని స్తుతించింది. రూపాదేవి ప్రత్యక్షమై ఆ దంపతులను దీవించి అంతార్ధానము చెందింది.

Telugu Vratalu
www.greatertelugu.com


ఈ విధంగా ఈ దేవత సంతోషిమాతగా జగత్తులో ప్రఖ్యాతి చెందింది. అనంతరం వారికి ఒకపుత్రుడు రూపాదేవి దయవలన జన్మించాడు. కొంత కాలమైన తరువాత ఆ దంపతులు శివైక్యం చెందారు.

శ్రీ సంతోషిమాతా భక్తిగీతాలు

ప) డు : కలవని తరగని మహినే కలవని నిను కొలిచేరమ్మా
అమ్మ సంతోషిమాతా అమ్మా సంతోషీమాతా
నిరుపమ నిర్మల చిన్మయరూపమే నిండుభువనమంతా
అమ్మా సంతోషిమాతా 2 ॥కలవని
చ 1) వరాల నొసగే కృపాసాగరి అమ్మను నమ్మండి
కో : అమ్మను నమ్మండి అమ్మరు నమ్మండి
కరుణేచూపి భక్తులగాంచి పాలించునులెండి
పాలించునులెండి పాలించును లెండి
డు : పిలిచిన చాలు పలికే తల్లి దేవికల్పవల్లి
లోకుల శోకమే నివారింపర అవతరించెనండి
జగాన అవతరించెనండి
డు : భవభయహారిణి దురిత సంహారిణి 2
సకల సుఖాలిమ్మ అమ్మా సంతోషీమాతా 2 ॥కల
చ 2) జ్ఞానకదంబ ఈ జగదంబ అద్వితీయ నిష్కళంక భక్తి
అద్వితీయ శక్తి 2
సిరిసంపదలు ప్రసాదించును నిష్కళంక భక్తి
నిష్కళంక భక్తి 2
భక్తిగ దేవికి పూజలుచేసి పొందండి ముక్తి
లోకములోన కలుగును సుమ్మ అంతులేని కీర్తి
కలుగును అంతులేని కీర్తి
డు : మహితమ సుజవాణి కుటిల కుంతలవేణి కనికరించవమ్మ
అమ్మా సంతోషిమాతా 2 ॥కలవని
చ 3) గౌరీసుతుడౌ గణపతీపుత్రి సుమనోహరమూర్తి

Telugu vratalu
www.greatertelugu.com



భార్యపై ప్రేమ పెల్లుబికింది. ఆ కట్టెలతో అన్నం వండుకుతిని విశ్రమించి తిరిగి ఇంటికి బయలుదేరాడు.భర్త ఇంటికి రాగానే దేవి చెప్పినట్లు చేసింది.దాంతో శ్రీకరుడు అతనిభార్య ఒకర్ని ఒకరుపోల్చుకొని ఒక క్రొత్తయింటిని నిర్మించుకొని దేవి దయవలన సుఖంగా వున్నందుకుసంతోషించారు. తన తోటికోడళ్ళు తనచేత పులుపు తినిపించి తనకు వ్రతభంగం జరిపితిరిగి కష్టాలలో తనని వేధించినందుకు చాలా పశ్చాత్తాపపడ్డారు. తాను పులుపు తిన్నందుకు ఫలితంగా తన భర్తని రాజభటులు ఆదాయపుపన్ను కట్టమని నిర్భంధించారు.శ్రీకరుడు ఆదాయంపన్ను కట్టి బంధవిముక్తుడై తిరిగివచ్చి తన భార్యను కలిపినందుకు అందరూ సంతోషించారు.ఏచీకూ చింతాలేక ఇల్లు ఆనందమందిరమై బంధువులతోను మిత్రులతోను కళకళలాడుతోంది.అలా ఉంటూన్న ఆ రోజులలో శ్రీకరుని భార్యని సంతోషరూపా దేవి భక్తిని పరీక్షింపగోరిమారువేషంలో ఆ ఇంటి దరిదాపులకు చేరుకుంది.

ఆమెవేషం చాలా హేయంగా జుగుప్సాకరంగా వుంది. ఒకచేతిలో లెల్లం , ఇంకొకచేతిలో పేలాలు వుంచుకొని నోట్లో వేసుకుంటూ చొంగ కార్చుకుంటు మురికిగుడ్డలతో ముష్టిదానిలా వుంది. ఆ వీధిలోని బాలకులందరూ పిచ్చిది పిచ్చిది అంటూ రాళ్ళు ఆమె పైకి రువ్వసాగారు.

ఆమెపై పడిన రాళ్ళన్నీ తన తోడికోడళ్ళపై కఠినంగా గాయపడేలా పడుతున్నాయి. తోడికోడళ్లు పిచ్చిదానిరాక తమ ఇంటిలోనికిలాగానే వుందని గ్రహించుకొని తలుపులూ, కిటికీలు భయంతో మూసుకొని ధైర్యముగా వున్నారు.

రూపామాయి ఒక్కసారి ఉగ్రాకృతిగా నేత్రాలనుంచి విస్ఫులింగాలు విదిలింది. ప్రళయకాల ఝంఝుం ప్రభంజనం చెలరేగింది. దాంతో వారి ఇళ్ళ తలుపులూ, కిటికీ తలుపులూ భళ్ళుమని తెరుచుకుపోయాయి. ఆ పెనుగాలికి మనుష్యులుకూడా మశకాలు ఎగిరిపోసాగారు. ఈ భీకర వాతావరణాన్ని అర్థంచేసుకుని శ్రీకరుని భార్య ఒక్కసారి విలయతాండవంచేస్తున్న ఆ దూరపుదారిలో వున్న ఉన్మత్త వృద్ధస్త్రీ వైపు వెళ్ళింది. శ్రీకరుని భార్య ఆమె వద్దకు వెళ్ళి ఆ వృద్ధురాలి ముఖంలోకి చూసింది. ఆ వృద్ధురాలు యెవరో అర్థం చేసుకుంది. ఆమెలో ప్రస్ఫుటంగా రూపాదేవిని గమనించింది. ఆమెలోని దైవరూపాన్ని అర్థంచేసుకొని "నిన్ను బాధించినందుకు క్షమించుదేవీ !నేనిన్ను మరువను, పరీక్షింపవచ్చునా తల్లీ !

Telugu Vratalu
www.greatertelugu.com



శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

డు : విధియే రాసిన వింతరాతకు విచార మెందుకె తల్లీ
విచారమేలనే చెల్లీ
ధైర్యంగా పయనించాలి ఈకాలం మారును మళ్ళీ
నీసోకం తీరును చెల్లి ॥ఒగపే
చ 1) కరుణా మమతా నిండిన గనులు భారతనారీ కనులు 2
ఆకనులే సోకాన రగిలితే కురియును అగ్నికణాలు
ఇల్లాలుగానీ అలిగిందంటే వూగును ముల్లోకాలు ॥ధై
చ 2) నీ హృదయంలో సదావెలగనీ సాహస జీవనజ్యోతి 2
కష్టసుఖాలకు చెలించకమ్మా కదలని పెనుశిల రీతి
బాధలలోనే పొందాలమ్మా ఆ ఇల్లాలివలే ఖ్యాతి ॥ధైర్యం
చ 3) ఆపదలన్నీ నివారించులే ఆ సంతోషీమాతా 2
ఆనందాలే ప్రసాదించులే ఆఖరికైన
ప్రపంచమంతా నీకెదురైనా విజయము నీదేకదా
మొర వినరాదా
ప) మె : మొర వినరాదా 2
మొరనువిను సంతోషీమాతా 2
భక్తులకేల ఈ పరీక్షలమ్మా అందరిముందే అపనిందేనా మాతా ॥మొరను విను
చ 1) మారనిది నాకదా అన్నిట వేదనలే మిగిలేనా
ఆవేదనలే మిగిలేనా అమ్మా
పగభూనే ఆవిధినాపైన న సోకాలే రగిలేనా
పెనుసోకాలే రగిలేనా అమ్మా
మరణించడమే నాకు శరణ్యం 2
నాపుణ్యభాగ్యమిదేనా మాతా మాతా ॥మొర
చ 2) భక్తుల మనసు రోదిస్తే మరి భక్తికి విలువేలేదూ
గ్రహపూజకు మహిమేలేదూ అమ్మా
వేడినవారికి కీడుచేయుట నీకిది న్యాయముకాదూ
అమ్మా ఎవరమ్మా ఈ లోకములోన

Telugu vratalu
www.greatertelugu.com


మొరాలించి పాలించేదాతా మాతా మాతా ॥మొర

చ 3) హే జగదాంబ నానోములలో లోటేదైనాకలదా 2॥ అమ్మ

తప్పుచేస్తె ఎందుకు దండన ఈ పసిపాపలపైనా 2

అందరికి మరి అమ్మవు నీవే 2

మన్నించి పాలించగ రాదా మాతా మాతా ॥మొర

చేస్తాను భక్తిగ వ్రతమే

ప) చేస్తాను భక్తిగ వ్రతమే మొరలాలించుమా

మహిలోన మహిమ కలిగినమాతా పాలించుమా

పరిపాలించుమా అమ్మా సంతోషి 2

చ 1) మరిచేను మనోహరుడేల బ్రతుకాయెను భారమే 2

దూషించి వాదులు వేసెను నిర్దయతో లోకమే

మరి ఈమౌనం వలదమ్మ 2 కృపతో ఏలుమా

మహిలోన మహియే కలిగిన మాతా పాలించుమా

పరిపాలించుమా అమ్మా సంతోషి

చ 2) భాగ్యాలనిచ్చే బాంధవి లోకాన నీవేలే 2

నా రాతమార్చి కరుణించే మా అమ్మవు నీవేలే

ఏనాటికి నీ సత్కృపనే కోరానే సుమా

మహిలోన మహిమే కలిగి మాతా పాలించుమా

పరిపాలించుమా అమ్మా సంతోషి 2

చ 3) ఏ జన్మ దౌర్భాగ్యమో అంతం కానివ్వు 2

మాతేశ్వరి పరిపూర్ణమౌ సౌభాగ్యమే ఇవ్వు

నీ అపారశక్తిని ఇంక 2 చూపాలీసుమ్మా

మహిలోన మహిమే కలిగిన మాతా పాలించుమా

పరిపాలించుమా అమ్మాసంతోషీ అమ్మోసంతోషీ ॥చేస్తా

మంగళ హారతులే

ప) మంగళహారతులే చేకొనవే సంతోషిమాతల్లి 2

జైజై సంతోషిమాతా జగదాంబ 2

Telugu vratalu
www.greatertelugu.com



చ 1) కృపా మమతారసముల పాలవెల్లి ఆచూపే

మాతా నీచూపే

మనోరంజకమయిన విలాసమయిన ఆరూపే

మాతా నీరూపే

కోరి చేసామే మాత మహాత్యమైన నీ నోమే 2

ఇలా నిరంతరం 2 దయామయి ధ్యానమేనా

గానంచే మాకు గానమ్మే

ఓమ్ సంతోషివేదం శ్రావ్యమయిన నాదం

సంతోషివేదం శ్రావ్యమైన నాదం

సాగేటి నాదాలే ఓ పదేపదే మ్రోగేను జేజేలు ॥మంగ

చ 2) సదా భక్తులతో నిండే లోకమాతా మందిరమే

మాతా మందిరమే

ఇదే ఈజగతిలోన కైలాసమయిన మందిరమే

మాతా సుందిరమే

జనని మంజీర నాదస్వరాలు పలికే మందిరమే 2

మనకోసమే మనకోసమే వరాల మందారమయిన

మందిరమే మాతా మందిరమే

హాయ్ నోములతో పూజలతో మైమరచే పాటలతో 2

సేవించుకుంటాలే నీపాదములే సేవించుకుంటాలే ॥మంగళ

జయదేవి

ప) డు : జయదేవి మె : జయదేవి ॥జయ

మె : జయదేవి సంతోషిమ

డు : జయదేవి సంతోషిమ

మె : త్రిగుణ రూపిణీ త్రిపురవాహిని

డు : త్రిగుణరూపిణి త్రిపురవాహిని భీంకారేశ్వరి పరమేశ్వరి ॥జయ

చ 1) శ్రీసురుడేశతత్వరోద్భవసమ్మతిసంతోషి సురఅంబికా 2

డు : అరుణానంది జయ అమరేశ్వరి మె : అరుణా

Telugu vratalu
www.greatertelugu.com


సర్వలోక రక్షాకరీ ॥జయదేవి

చ 2) అరుణరాగసంయుక్త ధనేశ్వరిసర్వలోకసమ్మోహిని అ....

అష్టసద్విదా అవలోకేశ్వరీ

ఖడ్గపాణి సంరక్షకి ॥జయదేవి

ఏమని కొలువము

ప) డు : ఏమని కొలువము సంతోషి

నిన్ను ఏమని వేడము సంతోషి

ప్రస్తుతించుటకు పదములు చాలవు

డు : పగజీవులనే పసిపాపలమే

ఇ) పగజీవులమే పసిపాపలమే ॥ఏమని

చ 1) అక్షరాలలో ఇమడని భావం

లక్ష ఊహలై నిన్ను చేరగా ॥అక్షరా

డు : కుక్షిలోనే బ్రహ్మాండమంతకును రక్షనీయవే చిన్మయి

ఇ) రక్షనీయవే చిణ్మయి ॥ఏమని

చ 2) పలికే పెదవి పాడేకోయిల

విరిసే కుసుమం విరిసే వెన్నెల ॥పలికే

డు : అన్నిటిలోనే ఉన్నది నీవే

ఆది మధ్యం అంతయు నీవే

ఇ) ఆది మధ్యం అంతయు నీవే

చ 3) మంత్ర తంత్రముల మాటేలేదు

తర్కయాగముల తలపేరాదు

డు : భక్తినిగైకొని శక్తినీయవేమార్గమునుచూపి ముక్తినొసగవే

మార్గమునుచూపి ముక్తి నొసగవే ॥ఏమని

సకలాభీష్ట

ప) డు : సకలాభీష్ట ప్రదాయినివమ్మా కో : జయసంతోషిమా

సకల పాప వినాసివివమ్మ "

మె : సకలా భీష్ట ప్రదాయినివమ్మ "

Telugu vratalu
www.greatertelugu.com


డు : సృష్టి జగతి లయకారిణి నీవే "
మె : నమ్మినవారిని బ్రోవగదమ్మ "
కో : జయ సంతోషిమా .... ॥ "
చ 1) మూలము నీవే విభాని నీవే "
డు : దేహము రూపము నామము నీవే "
మే : సర్వజగతికి మాతవు నీవే జయసంతోషిమాతా డు : సర్వ
ఆనందరూపిణీ శుభప్రదాయిని "
డు : కామిని నీవే కారుణీ నీవే "
జాగ్రత్స్వప్న సుదిశక్తిని నీవే "
సాక్షిని నీవే సుదినము నేవే "
మేఘమాక్షతల పరమార్థ స్వరూపిణీ "
దేవీ సంతోషీమాతా
ప) మె : దేవీ సంతోషిమాతా దేవీ సంతోషి 2
చ 1) భోగభాగ్యము కొరకు విను నే కోరలేదమ్మ
యోగమార్గము తెలిపి నను కరుణించవే ॥దేవీ
చ 2) కలను ఇలను నీనామమే స్మరియింతునే అమ్మ
నిత్యము నీ దర్శనంబే లొసగవే
మె : బీదసాదల కొరకు వెలసిన మాతవే తల్లి
హృదయమును నీ ఆలయంబుగ చేయవే ॥దేవి
చ 3) అహము కామము హింసనణచి వేయవే దేవి ....
అహరహము నీ పాద సన్నిధి నొసగవే
డు : ప్రేమ భక్తియు నిత్య సంపద నొసగవే అమ్మ .... 4
జగము ఎల్లను కరుణతొ రక్షించవే దేవి ....
కోరిన వరముల
ప) డు : కోరిన వరముల నొసగవే తల్లి కో : సంతోషి
కోరిన కోర్కెలు తీర్చేతల్లి
కో : జయ సంతోషిమాత

Telugu vratalu
www.greatertelugu.com



శ్రీ సంతోషిమాత వ్రతవిధానము

చ 1) భక్తులగాచే దేవత నీవేనని నమ్మితిసుమ్మా కో : జయ
అభయముద్రలో ఆర్తుల బ్రోవగరావే జగదాంబ
అందరిలోన వెలిగే ప్రాణమునీవే కల్పవల్లి
ఖడ్గపాణివై దుష్టభావముల హరియింపవే తల్లి ॥కోరి

చ 2) అణువు వణువున నిండియున్న పరమార్థము నీవమ్మా జయ సంతోషి
కణకణములో పొంగిపొరలు చైతన్యము నీవమ్మా "
సకల రిరాచర రూపములు నీప్రకృతివైనాలే "
మాయి తొలగించి సత్యరూపివై దర్శనమీయవే "

సంతోషిమాతా దండకము

శ్రీదేవి శ్రీగౌరీ శ్రీశారదారూపిణీ । త్రిశ కాత్మికే సంతోషిణీదేవిపై యున్న యోదేవతా సార్వభౌమామణీ! నిత్యసంతోక్షిణిలోకసంచారిణీ భక్తచింతామణి । దుష్టశిక్షామణి । మంజుభాషిణి । తేవనీ । నిన్ను వర్ణింప బ్రహ్మాదిశేషుండు నిన్నో । ప్రగానునేనెంతవాడన్ మరిన్ మున్ను దానవానిక దుర్గార్ముముల్ బాపగా బెక్కు రూపంబులన్ బెక్కు నామంబులన్ను ద్భవం బంధనే తొల్లి దుర్మార్గులౌ రక్కసుల్ పెక్కు స్వల్గాది లోకంబులన్ జేరిపుణ్యాత్ములన్ గాంచి కల్లోలముల్ పెట్టగా దేవతానీకు మా భాధలన్ జిక్కితా జేయునందేదియున్ గానక ఓయమ్మ దేవియే శాంభవీ శాంకరీ! కనకదుర్గాంబ యోకంచి కామాక్షీ యోకాళీ । యో పార్వతీ త్రిశకాత్మికే దేవదేవీ యటంచున్కడున్ దీపతం బొంది నిన్నార్తులై వేడగా దేవతా ఎకమున్ బొందియున్ పెక్కుతాబాహురాల్ ఖడ్గశూలాదానే కాయుధంబులన్ వెల్గున్ వచ్చు నీమోహంబులన్ గాంచి యా దేవతానీక బృందంబు యబబ్బ యీరూపంమే నాదుజూడంగ లేదంచు యోతల్లి యోమాతా యోదేవి రక్షింపమంచున్ రగన్ వేడున్నట్టి యవ్వనిన్.
యాదనుజులన్ ద్రుంచి దేవతానీకమున్ కానగాలేదే, భూమినన్ గల్గు నేడు లోకంబులన్ బుట్టివర్థిల్లు నీమానవానీకమయ్యాయో నయాగ్రహం బంచునను జిక్కిబందీకృతుల్ గాక క్రోధంబుచే తాప్రంబుగాతాపమున్ గల్గుగాజేసితే! కేకర్భాటముల్ గల్గగన్ జేసితే గొప్పగన్ పెక్కుగన్ పొంక్కు లెక్కించితే దేహమాయానమున్ ఒప్పులన్ తీపులన్ కల్గగన్ జేసితే నోటికారోగ్యమున్ బాపియున్ నోటిరుచులన్ నేత్రరోగంబులన్ గల్గగాజేసితే వారు నిన్ గోల్చి నియుత్సవం బొప్పుగాంచితు యోతల్లి । యోదేవి।

Telugu vratalu
www.greatertelugu.com


యంతునేకడుం బెక్కుదండంబుల బెట్టగన్ జాలియున్ బొంది యారోగ్యము నొ్నందగ జేసితే వారు ఆరోగ్యమున బొంది స్నానంబులనుచేసి యానంద వారాసనన్ దాల్చినీయుత్సవంబొప్పుగా చేయుచును పండుపక్వాన్న పానీయముల్ మధుర్య భక్షించులన్ భక్తితో తెచ్చి నీకర్పితం బొప్పగాజేయ సంతోషమున్ చెంది సత్యార్థముల్ యచ్చు ఓ తల్లి సర్వార్ధసాధినని । నిత్యసంతోషిణీ । భక్త రక్షామణీ । కృపా దృష్టిచే మమ్ముకాపాడు నీకన్న మా కెవ్వరున్ వేల్పులున్నారు విన్ గొల్చి వారంబునన్ శుక్రవారంబు నీ పూజన్ చేసి యానందమున్ బొప్పుచున్నంత మమ్మేల బ్రోచుచున్ మాతప్పులన్ సైరించి మెప్పుగా భావించె మాజేయులోపంబులేమైన కలదేవీ తల్లిగా భావించి రక్షించికాపాడుమేతల్లి నిన్ను యీరీతి స్తోత్రంబునన్ జేయు మా బిడ్డలన్ గాంచి మా యాపదల్ తీర్చి మాతల్లి బ్రోవుమా । మా తండ్రివై గావుమా మాయిష్టముల్ దీర్చిమమ్మేల కాపాడుమా । నీయందు యెనలేని భక్తియున్ శ్రద్ధయున్ సమకూర్చవే తల్లి । యీదండకం బెప్పుడున్ భక్తిచేపల్కు నెవ్వారికిన్ పాపము బాపి కోరికల్ దీర్చి మోక్షమున్ గల్గగాజేయవే గోరితిన్ నాదు వాక్యంబులందు లోపంబులన్ ఎంచకే ప్రొద్దు విదాసునినుగాంచి రక్షింపుమో తల్లి ఓదేవి ఆనంద సామ్రాజ్య రక్షామణీ । నిత్యసౌభాగ్య సంరక్షిణీ భక్త చింతామణీ । దేవీ సంతోషీ । నమస్తే నమస్తే నమః

శ్రీ సంతోషిమాతా నిత్య ప్రార్థన

ప) జైజై సంతోషిమాతా జననీ సంతోషిమాతా సంతోషిమాతా

చ 1) ఆది సంతోషిమాతా వేదం సంతోషిమాతా

నాదం " మోదం "

భక్తి " భుక్తి "

శక్తి " ముక్తి "

సత్యం " నిత్యం "

సర్వం " ధర్మం "

స్తోత్రం " సూత్రం "

క్షేమం " నేత్రం "

అండం " పిండం "

బ్రహ్మాండం " ఆఖండం "

లక్ష్మి " గౌరీ "

Telugu vratalu
www.greatertelugu.com


వాణి లలితా సంతోషిమాతా

తులసి సంతోషిమాతా ॥జైజై

సంతోషిమాతా అంబికా స్తోత్రమ్

సాకీ ; అమ్మా ....

ప) శ్రీ రూపులమ్మ నీ పాదపద్మములు పూజచేతునమ్మ

పాపములు పారద్రోలనమ్మ

రూప సౌందర్య రాశినమ్మ

పాపిడిబొట్టు గొలుసులమ్మ

ఒప్పుగా కోరుకొప్పుసుమ్మ

కొప్పున మొగలిరేకులమ్మ

నెత్తిపై రవలు రాగిడమ్మా

అమ్మ .... చెప్పలేను నీచెవుల కమ్మలు చేరదేసి సుమ్మా

గొప్పగా అమరియున్నవమ్మా ॥శ్రీ

చ 1) అమ్మా .... తళతళ శిరమున హేమకిరీటము కర్ణకుండలాలు

గళంబున కంఠాభరణాలు

కరంబున దాన కంకణాలు

వ్రేళ్ళకు ముద్దుటుంగరాలు

కాళ్ళకు అందెలు కడియాలు

చల్లని చూడ్కులు చంద్రికలు

అమ్మా .... నీలికురులు బంగారు దండవొంకీలు ఎన్నో నగలు

నిన్ను వర్ణింపవశమే అసలూ ॥శ్రీరా

చ 2) అమ్మా .... ఆదిలక్ష్మికి ఆడపడుచువని అందురు సుకుమారి

మాధవుని సోదరి కౌమారీ

వేదములు గోచరించు గౌరి

ఆదిపరాశక్తి వ్యాఘ్రస్వారి

పేదల పెన్నిధిపని కోరి

మోదముతో దలతునమ్మ చేరి

అమ్మా .... ఆది అనాదియు నీవేభవాని శంఖు చక్రధారి

Telugu Vratalu
www.greatertelugu.com


ఆది జగదాంబ అర్ధనారి ॥శ్రీరూపు

చ 3) హాటకాంగి పేటంచు పలువ జలతారు లతలతోను
పైట బంగారు పువ్వులతోను
పుట్టుకలనేత రవికతోను
గంలా వడ్డాణముతోను
నోటిలో తాంబూలముతోను
వాటమగు ఆయుధములతోను
మేటి రతనాల పీఠముననూ
అమ్మా .... కోటి సూర్యకాంతులతో కూర్చుంటివి గుడిలోన
నీకు సాటెవ్వరు యిలలోను ॥రూపు

చ 4) సకల చరాచర సాక్షి వైన సంతోషిరూపవమ్మా
కదనమున కనకదుర్గవమ్మా
భాగ్యమున మహాలక్ష్మీవమ్మా
చదువులో సరస్వతిని సుమ్మా
వదనమున చంద్రబింబమమ్మా
హృదయమూ వెన్నపూస సుమ్మా
అమ్మా ... అఖిలాండేశ్వరి చాముండేశ్వరి భద్రకాళివమ్మా
నిద్రలో నిన్నుగంటినమ్మా అమ్మా .... ॥శ్రీరూపు

భక్తిసేవా ఉపచార గీతములు

నివేదన (నైవేద్యము పెట్టినపుడు)

కనుమా సంతోషిమాతా
గైకొనుమా !మా భోగములను ॥కను
మా హృదయ సుమధుర భావనలతో చేసితిమమ్మా !
నీకై తియ్య తియ్యని వంటకంబులు చేసితిమమ్మా ॥క
మా మధుర తలపులతో తీర్చిదిద్దిన
శుచిగరుచిగ నేతిపదార్థముల రుచులస్వీకరించు మాతల్లి
పూరీలు కర్జలు సాయము చేసితిమమ్మా
కరుణచూసి కటాక్షంబు ప్రాప్తించుమమ్మా ॥క

Telugu vratalu
www.greatertelugu.com


నీవు ఇంటింట వెలిసే మహాలక్ష్మివే
సాక్షాత్కరించవే కామేశ్వరి ॥కను
సేవాగీతములు
దోషములెన్నో చేసితివమ్మా !
చెప్పగలేను నిజములెన్నటికి
దోషము తొలగించుటకై
చేసితిమమ్మా ఉపచారములను
పేసితిమమ్మా పూలమాలలు
దయతో చూడు మమ్ము అందరినీ
అమ్మా సిరి కలుగు మాకు
లేదు పూజించే శక్తిమాకు
జగన్మాతవు నీవు నీకేమి యర్థము తల్లి !
మా సేవలు గొని దోషములెంచక
కరుణ కటాక్షంబున పాలింపు తల్లి !
పవళింపు పాట
(ఉయ్యాల పాట)
జోజో సచ్చిదానంద జోజో రూపా
లాలి పరమానంద లాలి సంతోషరూపా ॥జో
ప్రొద్దువాలి సద్దుమణిగేనమ్మ
హద్దులేలనమ్మా - జన సంరక్షణి
లీలగా కునికినా చాలు - ధన్యమగు మాజీవితాలు ॥జో
బంగారుతల్లి !నిన్ను కన్నవారెవ్వరమ్మ
తెలియని మాకు నీవే నాకన్నతల్లివా
జగన్నాధుని ముఖారవిందము కనుచు నిదురపోతల్లి
కలత చెందకుయమ్మ మా నల్లనయ్యనుగని ॥జో
లీలలు చూపే నీకేల మాజోలలు
విశ్వమే ఉయ్యాల జోకెడుదువు అందరిని
బ్రహ్మాది దేవతలు పాడపాడుచు

Telugu Vratalu
www.greatertelugu.com


ఆడుచు ఊపునమ్మా !

మా ఆశదీర్ప ప్రశాంతము నిదురించు తల్లీ !

విన్నపము

పాలసముద్ర గర్భమున పుట్టిన తల్లి !

నా శిరస్సున నీపదకమల ముంచితిమి

కమలమే నీ జన్మస్థానము

ఆ స్థానమే మా హృదయము ॥పాల

కమలమున వెలసిన తల్లివి నీవే

సంతోష సాగరకన్యవు నీవే

పోషణజేసి పాలింపవే అలివేలుమంగా

కల్యాణలాభ మీయవే కాత్యాయని

నాజీవన నావను సక్రమరీతిగా

నడిపించి మోక్షప్రాప్తిని కరుణించుము తల్లీ ! ॥పాల

ఉపచార గీతములు

తలతున్ను హృదయమున

రావమ్మా ఆవాహనమంది

పొదగమని ముదమునను

అర్ఘ్యమని నీచేతులను కడిగి

ఆచమన నీనోటను ఇచ్చి

పన్నీటి సుగంధములతో స్నానమాచరించి

వస్త్రములతో కప్పెదనమ్మ వలువను

దివ్యగంధమిడి కస్తూరి కుంకుమ పూవులచే

శోభిల్లిన తిలకమే తీర్చి మాహృదయ పుష్పములచే

పూజించి తరించును తల్లి

నీనామములు కీర్తించి పూజింతుమమ్మ

దశగంధముల రూపముగని

అజ్ఞానమనే చీకటిని తొలగించవమ్మ

ఆకలిగా ఉందేమో ఎందరు పెట్టినా

Telugu vratalu
www.greatertelugu.com


తీరని నీకడుపుకు మధుర మధుర

భోజనములతో కడుపు నింపుకోవమ్మ

మా పదార్థముల స్వీకరించి దయగనుము తల్లి

శుద్ధికై నీరు చల్లితిమి మధ్య మధ్య త్రాగుచు తినవేతల్లి

ఔపాసనమిడి కడగవె కాళ్ళుచేతులు

అభయమిస్తే దక్షిణ హారతి నెత్తుదుమమ్మ

ఆచమనముతో మా మనోపుష్పమే మంత్రిమమ్మ

హృదయార్పణమే మాఆత్మ ప్రదక్షిణములు

పాట 1

శ్లోకం : శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్

ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే సర్వ విఘ్నోపశాంతయే ... ఆ

ఓం సంతోషరూపాదేవ్యై నమః

ఓం మహాలక్ష్మి దేవ్యై నమః

ఓం సంతోషరూపా దేవ్యై నమః

పాట - 2

ప) నమో నమో మాతా జై సంతోషిమాతా .... 2

అభీష్ట సిద్ధిని కోరినీయతితో నీ వ్రతదీక్షను బూనితిమమ్మ

చ 1) జనావళికి ధరాకలమ్మన జనావళికి

సుఖ సంతోషమ్ములు ప్రసాదించగ

గణాధిపతి వరప్రసాదివై ఇలవెలసినతల్లి కొనుమాఅంజలి

చ 2) పద్మధలాయతనేత్రి ఖడ్గధరీ త్రిలోక సమ్మోహనకరీ

త్రిశూలధరీ అక్షయకరీ జయకరీ శ్రీకరీ 2

కరిముఖ తనయ కమల సంభవ ॥నమో

చ 3) కోరిన కోర్కెలు తీర్చేతల్లి అడిగిన వరముల నొసగేదేవి 2

పాహి పాహి హే పతితపావని 2

పాలయమాం జై మోక్ష ప్రదాయనీ

జైజైజై సంతోషిమాతా 4 ॥నమో

Telugu Vratalu
www.greatertelugu.com


పాట - 3

ప) జయకు జయతు సంతోషిమాత
ప్రణుతులివే గొనుమా జననీ 2

చ 1) సతతము వెతలలో సతమతమై
మా బ్రతుకులలో సంతోషము నీవే 2
సిరులైనా సిరివెన్నెలలైనా 2 చల్లని దీవెనలే మాతా ॥జ

చ 2) ఆనందమే నీ ఆలయమై మా హృదయములే ఆనంద నిలయమై 2
నీ చిరునవ్వులే మాకు వెలుగులై 2
మాలో నీవే నిండుగ కొలువై 2
కరుణించే మావరదేవతవై మము నడిపించవె మన్మథ రూపిణి

చ 3) పద్మాలయ పదదిసంభవ సంతోషి పరదేవతా నమో 2
స్వప్నసన్నాం సుందరవదనాం భగవతీం వరదాభవతి ॥జ

పాట 4

ప) ఓ మాతా జగన్మాత సంతోషిని నమో నమో 2

చ 1) పూవునైన కానైతిని నీ పదముల చేరనైతిని 2
పీఠినైనా కానైతిని 2 పదస్పర్శకు నోచనైతిని ॥ఓ

చ 2) కస్తూరిని కానైతిని నీనుదుటను తిలకముగా 2
కంకణము కానైతిని 2 నీపద రజమును దాల్చగా ॥ఓ

చ 3) మృదు మంజుల రాగముల మాతాస్తుతి గీతముల 2
వీనియనై పలుకనైతి 2 నీ వడిలో పదుగనైతి 2
వ్రతములు నోములునోచి 2 అఖిల శుభములంద నయితి

హారతి

హారతి గొనుమా మా విజయహారతి గొనుమా
జయంబునిచ్చి విజయంబు చేకూర్చమ్మా ॥హార
నీ చరణములే నమ్మితినమ్మ శరణములియ్యగ రావమ్మ
జయ జయ సంతోషిమాతా జయయో జయయో ॥హార
మాహారతిగైకొని విజయమునకు పరంపరలు చేకూర్చవమ్మ
విజయపు నీవేగా అభయమిచ్చి కాపాడుమాతల్లి ॥హార

Telugu vratalu -
www.greatertelugu.com

[illegible]

[illegible]

దయతో చూతువు అందరినీ నిన్ను చూసేటి జగమందరిలో

అనంతమగు ఐశ్వర్యమిచ్చి కష్టముదీర్చి కాపాడవమ్మ

గాయత్రివి సావిత్రివి నీవే పార్వతివి సరస్వతివి

కళ్యాణి శాంభవీ పావని కూడా నీవేనమ్మా

రూపాలు వేరైన తెలుసుకొంటి నీ స్వరూపమూ

వదలను నిన్ను ఎన్నటికిని సదా దరిచేర్చే భారం నీదేనమ్మా

రావణ సంహారార్థం నిన్ను పూజించి తరించి రఘురాముడు

కృష్ణుడు శివుడు బ్రహ్మాదిదేవతలు స్మరించి తరించిరమ్మ

మమ్మేల కాపాడువమ్మా - జగజ్జనని జగదాంబ రూపా